ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 9: ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 109 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులు కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు తమ అర్జీలు సమర్పించారు. కాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణిని 11వ తేదీ(బుధవారం)కి వాయిదా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.

వీధి కుక్కల బెడద నివారించాలని వినతి

మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సారంగాపూర్, సెప్టెంబర్ 9: నగర శివారులోని 13వ డివిజన్ పరిధిలో ఉన్న సారంగాపూర్, డెయిరీఫారం, సీడబ్ల్యూసీ గోడౌన్ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నివారించాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ అధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. నాయకుడు ఎండీ అక్బర్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలిసి తమ గోడును వినిపించారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కుక్కల బెడదను నివారించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు ఒల్లెపు రాజు, అంజి, వాహీద్ అలీ, దివాకర్, గులాబ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram finance Ltd Armoor Branch, Dist. Nizamabad**, agreed to accord Loan to **Borrower:** Arepally Laxmi W/o. Sailu, Age 46 Yrs, Occ:Business, R/o. H.No.7-100, Nadimi Gally, Balkonda (V & M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Arepally Chinna Sailu S/o. Chakali Arepally Malkanna. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the Schedule property. Hence this notice.

SCHEDULE OF PROPERTY

RCC Roof Residential Ground and First Floor Building bearing G.P.No.7-100, admeasuring total site area = 2252.21 Sq.Fts or 250.24 Sq.Yds or 209.23 Sq.Mtrs, RCC Roof Ground Floor Built up area = 1368.50 Sq.fts and RCC Roof First Floor Built up area = 400.00 Sq.fts situated at Balkonda Village and Mandal, Gram Panchayat Balkonda, Mandal Parishad Balkonda, District and Zilla Parishad Nizamabad, Regn. District Nizamabad and Registration Sub Dist Armoor.

Bounded as Below: North: Road **South:** House of Chakali N.Poshani and Chinna Poshani, **East:** House of Chakali Nadkuda Poshani, **West:** Open Cart Yard and House of Chakalu Sailu.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

నేడు ఎమ్మెల్యే వేముల పర్యటన

బాల్కొండ, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో మంగళవారం ఉదయం 11 గంటలకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్కాల్, బాల్కొండ, మెండోరా మండలాల అంతర్ పాఠశాల క్రీడోత్సవాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పుస్తకం ఆవిష్కరణ

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 9: సీపీఎం ఆధ్వర్యంలో ప్రచురించిన 'తెలంగాణ విలీనం వాస్తవాలు' అనే పుస్తకాన్ని ఆపార్టీ నాయకులు బోధన్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు మాట్లాడుతూ.. బోధన్, నిజామాబాద్, ఆర్మూర్‌లో 15,16,17 తేదీల్లో సదస్సులు నిర్వహించి తెలంగాణ విలీనం వాస్తవాలను వివరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. శంకర్ గౌడ్, వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్, నన్నే సాబ్, మేకల మల్లేశ్, గోపి పాల్గొన్నారు.

BEFORE THE HONBLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD
ARB. NO.212 OF 2024

Between:
M/s. Savithra Chit Fund Pvt. Ltd. Nizamabad Represented by its foreman Mr.Y.Sudarshan ...Disputant
And
Sri Sangameshwara Agencies & Others ....Opponents

To,
Opp No.2, Thallapalli Anil Kumar Goud S/o. T.Komaraiah Goud, Aged about 35 yrs, Occ: M/s. Shree Radha Medical Agencies, Saraswathi Nagar, Dist. Nizamabad R/o. H.No.3-5-93/5, Kotagally, Dist. Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 16-10-2024 at 11.00 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of chits/ Arbitrator Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/ Arbitrator //
Sd/- Deputy Registrar of Chits / Arbitrator,
Kavitha Complex, Nizamabad.

సబ్ కలెక్టర్‌కు సత్కారం

బోధన్/శక్కర్‌నగర్, సెప్టెంబర్ 9: బోధన్ సబ్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వికాస్ మహతోష్‌ను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. బోధన్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతితో పాటు కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ (డబ్బు), ఇమ్రాన్ ఉన్నారు. సబ్ కలెక్టర్‌ను బోధన్ పట్టణ, మండల ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల సంఘం ప్రతినిధులు సత్కరించారు. అనంతరం బోధన్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకట నారాయణను సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ముస్త్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మిద్దెల రాజు, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

బోధన్, సెప్టెంబర్ 9: దేశ్‌పాండే ఫౌండేషన్ వారి కాకతీయ స్యాండ్‌బాక్స్ ద్వారా శిక్షణ పొంది నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన జ్యోత్స్న, అర్పిత, రాఘవేంద్ర, సాత్వికను సోమవారం కళాశాల డైరెక్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. గంగాధర్ సన్మానించారు.

BEFORE THE HONBLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD
ARB. NO.213 OF 2024

Between:
M/s. Savithra Chit Fund Pvt. Ltd. Nizamabad Represented by its foreman Mr.Y.Sudarshan ...Disputant
And
Munavath Nehru & Others ....Opponents

To,
Opp No.2, Awar Gopal S/o.A.Bagaiah Aged about 42 Yrs, Occ:Postal Asst, HPO-Nizamabad, on Deputation, At Post Office-Jukkal, Dist. Kamareddy R/o.H.No.10-14-2085, Seetharam nagar Colony, Nyalkal Road, Nizamabad.
Opp No.3, Goda Divakar S/o. G.Anantham, Aged about 44 Yrs, O/o. PET-ZPHS Mosra, Mdl: Mosra, Dist Nizamabad R/o. H.no.11-1-1397, Chandra shekar Colony, Road No.9, Kanteshwar, Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 16-10-2024 at 11.00 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of chits/ Arbitrator Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/ Arbitrator //
Sd/- Deputy Registrar of Chits / Arbitrator,
Kavitha Complex, Nizamabad.

సన్మానం..

జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 9: విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్ పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించారు.

కాళోజీకి ఘన నివాళి

- సేవలను గుర్తు చేసుకున్న జిల్లా ప్రజలు
- విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి

సుభాష్‌నగర్/ ఖలీల్‌వాడి/ ధర్పల్లి/ సిరికొండ/ సారంగాపూర్/ కోటగిరి/ వినాయక్‌నగర్/ మోర్తాడ్/ బాల్కొండ/ ఏర్గట్ల/ భీమ్‌గల్/ నందిపేట్/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/ ముప్కాల్, సెప్టెంబర్9: తెలంగాణ భాష, యాసకు గౌరవం తీసుకొచ్చేందుకు పాటుపడిన వ్యక్తి కాళోజీ అని వక్తలు కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమానికి ఊపిరి పోసిన కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం తెలంగాణ భాష దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకేంద్రంతోపాటు సిరికొండ, కోటగిరి, ధర్పల్లి మండలాలు, నిజామాబాద్ మండలంలోని సారంగాపూర్ తదితర గ్రామాల్లో కాళోజీ జయంతిని నిర్వహించారు. కమ్మర్‌పల్లిలో తెలంగాణ సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కమ్మర్‌పల్లి ఏపీఎం కుంటగంగాధర్ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మోర్తాడ్‌లో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాళోజీ జయంతి నిర్వహించారు. బాల్కొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రజియొద్దీన్ అస్లాం తెలిపారు. ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతి, తెలుగు భాషాదినోత్సవాన్ని నిర్వహించారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. నందిపేట్ మండలం అయిలాపూర్ ప్రభుత్వ కళాశాలలో కాళోజీ జయంతి నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దాస్‌నగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి నిర్వహించారు. విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఎక్కువ పద్యాలు పాడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి నిర్వహించారు. ముప్కాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతి నిర్వహించారు.

నగరంలో కాళోజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న న్యాయవాదులు

ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో..

బాల్కొండ జూనియర్ కళాశాలలో..

చిన్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో..

దాడికి పాల్పడిన వ్యక్తులకు జరిమానా

శక్కర్‌నగర్, సెప్టెంబర్9: దాడికి పాల్పడిన కేసులో నలుగురికి రూ.3వేల చొప్పున జరిమానా విధిస్తూ సోమవారం బోధన్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.పూజిత తీర్పు చెప్పారు. బాత్ రూమ్ నిర్మాణం విషయంలో తనతోపాటు తన భర్తపై గుగులోత్ దయాకర్, శ్రీను, బురి, అనూష కలిసి దాడి చేసి గాయపర్చారని, బాత్‌రూమ్‌ను కూల్చివేశారని 2018లో బెల్లాల్‌కు చెందిన గుగులోత్ లక్ష్మి బోధన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏఎస్సై రవీందర్ విచారణ చేపట్టి సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. గుగులోత్ దయాకర్‌పై నేరం రుజువు కానందున, ఆయనను మినహాయించి, మిగతా నలుగురికి ఒక్కొక్కరికీ రూ.3 వేలు జరిమానా చెల్లించాలని లేని పక్షంలో 15 రోజుల పాటు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. పీపీ చిదిరాల రాణి పోలీసుల తరపున వాదించారు.

క్రీడాకారుల ఎంపికలు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్9: పట్టణంలోని విజయ్ హై స్కూల్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా అధ్యక్షుడు మానస గణేశ్ సోమవారం తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బాలురు 50, బాలికలు 40 మంది పాల్గొన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 14వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు

గోదావరిలోకి తగ్గిన వరద

రెంజల్, సెప్టెంబర్ 9: మండలంలోని కందకుర్తి గోదావరినదిలో నీటి ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. ఆదివారం పొంగి ప్రవహించిన వరద నీరు క్రమంగా తగ్గుతోంది. నదిలోని పురాతన శివాలయం శిఖరం దర్శనమిస్తున్నది.

అలీసాగర్ గేటు ఎత్తివేత

ఎడపల్లి, సెప్టెంబర్ 9: ఎగువ ప్రాంతం నుంచి వరదనీరు వచ్చి చేరడంతో ఠాణాకలాన్ గ్రామంలోని అలీసాగర్ రిజర్వాయర్ నుంచి ఒక గేటును ఎత్తి 400 క్యూసెక్కుల నీటిని డీఈ లోక్యా నాయక్, ఏఈఈ రాజ్యలక్ష్మి సోమవారం దిగువకు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ దిగువ ప్రాంతంలో మేకలు, గొర్రెలు, పశువులు మేప వద్దని, జాలర్లు చేపలు పట్టవద్దని అన్నారు.

14.70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

ఉమా మహేశ్వర ట్రేడర్స్‌లో బియ్యం నిల్వలను సీజ్ చేస్తున్న అధికారులు

శక్కర్‌నగర్, సెప్టెంబర్ 9: బోధన్ పట్టణంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను, ఓ షాపులో నిర్వ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. పట్టణంలోని ఉమా మహేశ్వర ట్రేడర్స్ బియ్యం దుకాణంలో ఉన్న సుమారు 11.20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని, ఆటోలో 11 బస్తాల్లో వేర్వేరు పరిమాణాల్లో తరలిస్తున్న సుమారు 3.5క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు బియ్యం తరలిస్తున్న ఆటోను అనుసరించారు. ఆ ఆటో ఉమా మహేశ్వర ట్రేడర్స్ వద్ద ఆగడంతో ఆ దుకాణాన్ని కూడా అధికారులు తనిఖీ చేశారు. షాపులో ఉన్న బియ్యాన్ని సీజ్ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ హనుమాన్ పంచనామా నిర్వహించి బియ్యాన్ని బోధన్ ఎంఎల్ఎస్ పాయింట్‌లో అప్పగించారు. ఆటోను, ఆటో డ్రైవర్ హఫీజ్, ఉమా మహేశ్వర ట్రేడర్స్ యజమాని నాగరాజుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇటీవల రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న మోర్తాడ్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్నను కళాశాలలో సోమవారం అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. అధ్యాపకులు రవీందర్, భూపతి, దశరత్, రాజన్న, అవంతి, బ్యూల, అర్చన, పద్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్, సెప్టెంబర్ 9

కరాటే వీరుడికి అభినందన

వర్షవర్ధన్‌ను అభినందిస్తున్న వీడీసీ సభ్యులు

నవీపేట, సెప్టెంబర్9: కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన మండలంలోని ధర్మారం గ్రామానికిచెందిన కరాటే వీరుడిని సోమవారం గ్రామ కమిటీ అధ్వర్యంలో సన్మానించారు. చెన్నైలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గ్రామానికి చెందిన పదేండ్ల సూర వర్షవర్ధన్ కారాటేలో ప్రతిభ చూపి బంగారం పతకం సాధించిన విషయం తెలిసిందే. తొలిసారి స్వగ్రామానికి రావడంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సన్నీ గౌడ్, చిన్న ఒడ్డెన్న, బాలగౌడ్, సూర నర్సయ్య తదితరులు అభినందించారు.

ఆదమరిచి నిద్రపోతే కాళ్ల పట్టీలు ఎత్తుకెళ్లారు

నవీపేట, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఆదివారం చోరీ జరిగింది. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. రావుల సాయిలు రెండున్నర ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి ఈనెల 8న వచ్చాడు. సాయిలు పూరి గుడిసెలో డోర్‌కు గొళ్లెం పెట్టుకొని భార్యాపిల్లలతో నిద్రిస్తున్నాడు. పక్కసందులో నుంచి వచ్చిన దొంగ గుడిసె డోర్ గొళ్లెం తొలగించి లోనికి ప్రవేశించాడు. సాయిలు భార్య కాళ్లకు ఉన్న 20 తులాల వెండి పట్టీలు, గుడిసెలోని రూ. 5 వేల నగదు, దుబాయ్ నుంచి తీసుకు వచ్చిన సెల్‌ఫోన్, రూ.19 వేల విలువ చేసే సామగ్రిని దొంగిలించుకొని పారి పోయాడు. నిందితుడు స్థానికుడై ఉంటాడని బాధితుడు అనుమానం వ్యక్తం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ తెలిపారు.

వెండి మయూరి కిరీటం బహూకరణ

కిరీటాన్ని అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 9: బోర్గాంలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామికి కిలోన్నర వెండితో చింతకాయ రాజేందర్ తయారు చేసిన నెమలి కిరీటాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనిషి ఉన్నతికి ధార్మిక చింతన ఎంతో అవసరమన్నారు. కిరీటాన్ని బహూకరించిన రాజేందర్‌ను అభినందించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోల లక్ష్మీనారాణ తదితరులు పాల్గొన్నారు.

కవి గంట్యాల ప్రసాద్‌కు సన్మానం

కవి ప్రసాద్‌ను సన్మానిస్తున్న అతిథులు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 9: పద్య సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖకవి గంట్యాల ప్రసాద్‌ను పద్య సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతిలో సన్మానించారు. గంట్యాల ప్రసాద్ ఓటరన్న శతకం తదితర నాలుగు పుస్తకాలను రచించారని తెలంగాణ గాయత్రి ధార్మిక సాహితీ వేదిక అధ్యక్షుడు ప్రకాశ్ శర్మ తెలిపారు. పద్యసాహిత్య పీఠం తెలంగాణ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి గంట్యాల ప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారన్నారు.

సంక్షిప్తంగా..

- **బస్సు ట్రిప్పులను పెంచాలి-** సిరికొండ, సెప్టెంబర్ 9: గ్రామీణ ప్రాంతాలకు బస్సు ట్రిప్పులను పెంచాలని పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు పిట్ల రమ ఆర్టీసీ అధికారులను కోరారు. సిరికొండలో ప్రయాణికుల నుంచి సంతకాలను సేకరించారు. సరిపడా బస్సులను నడపకపోవడంతో కాలేజీకి వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాళ్లు ఆర్.లత, మానస పాల్గొన్నారు.
- **ఆర్థిక సాయం అందజేత -** ధర్పల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని కోటాన్‌పల్లి గ్రామంలో నివాస గృహం కోల్పోయిన బాధితురాలు కొత్తపల్లి లక్ష్మికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ఆమె గుడిసె ఆదివారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా రూ.ఐదువేల నగదును అందజేశామని బాల్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాలయ్య, గుండయ్య, నర్సయ్య, జనార్దన్, సాయి పాల్గొన్నారు.
- **రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక-** మోస్రా (చందూర్), సెప్టెంబర్ 9: చందూర్ మండల మొటాడి రెడ్డి సంఘ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండల అధ్యక్షుడిగా కొన్నెల రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొత్తోళ్ల సాయారెడ్డి, కార్యదర్శిగా జెగ్గారి సంజీవ రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జోనల్ స్థాయి సభ్యులుగా శేషుగారి శంకర్ రెడ్డి, కల్లూరి రాంరెడ్డి ఎన్నికయ్యారు.
- **ఒకరిపై కేసు నమోదు-** సిరికొండ, సెప్టెంబర్ 9: కుటుంబ సభ్యులతో గొడవ పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైరమణ తెలిపారు. హుస్సేన్‌నగర్‌కు చెందిన తినేటి బుచ్చిరెడ్డి భార్య, కొడుకుపై దాడి చేస్తున్నాడని డయల్ 100కు కాల్ వచ్చింది. పోలీసులు అక్కడికి వెళ్లగా మద్యం మత్తులో ఉన్న అతడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.
- **పాఠశాలకు ప్రింటర్ అందజేత-** ధర్పల్లి, సెప్టెంబర్ 9: ధర్పల్లి ప్రభుత్వ పాఠశాలకు నిశాంత్‌రెడ్డి ప్రింటర్‌ను సోమవారం అందజేశారు. ఆస్ట్రేలియాలో ఉండే నిశాంత్‌రెడ్డి.. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్‌రాజారెడ్డి కోరిక మేరకు ప్రింటర్‌ను సమకూర్చారు.
- **సేవాలాల్ సేన పదో వార్షికోత్సవం-** కోటగిరి సెప్టెంబర్ 9: మండలంలోని దేవునిగుట్టతండాలో సేవాలాల్ సేన పదో వార్షికోత్సవాలన్ని జిల్లా అధ్యక్షుడు సీతారాంనాయక్, ఉపాధ్యక్షుడు రవినాయక్, మండల అధ్యక్షుడు తారాసింగ్ నాయక్ ఆధ్వర్యం లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.
- **రేపు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ-** కోటగిరి, సెప్టెంబర్ 9: కోటగిరిలో ఈనెల11న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభను నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి అంబాటి విఠల్‌గౌడ్ తెలిపారు. కోటగిరిలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభను జయప్రదం చేయాలని కోరారు.
- **ఘనంగా పోషణ మాసోత్సవాలు-** ఇందల్వాయి, సెప్టెంబర్ 9: ఇందల్వాయిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శోభ పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జమున, కుమారి, రాధిక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.
- **ఊర చెరువుకు గండి-** ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్9: మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలోని ఊర చెరువు పాత తూముకు ఆదివారం అర్ధరాత్రి గండి పడింది. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీని తెప్పించి గండిని పూడ్చి వేయించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.
- **రుద్రూర్‌లో కూలిన ఇల్లు-** రుద్రూర్, సెప్టెంబర్ 9: రుద్రూర్‌లోని ఇక్బాల్ ఇల్లు సోమవారం సాయంత్రం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇటీవల కురిసిన వర్షానికి గోడలు తడిసిపోవడంతో ఒక్కసారిగా కూలిపోయింది. నిరాశ్రయుడినైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
A Government of India Undertaking
బోధన్ రోడ్ శాఖ (22661)
పవన్ థియేటర్ సమీపాన, ఖిల్లా రోడ్, నిజామాబాద్-503001

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బోధన్ రోడ్ శాఖ** (22661) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 05-06-2024 నాటికి **రూ.8,24,671.32 (ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + ABPTL ఖాతాలో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు: **1. స్వర్గీయ శ్రీమతి కాశెట్టి సరోజిని న్యాయవారసులు, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు స్వర్గీయ శ్రీమతి కాశెట్టి సరోజిని భర్త శ్రీ కె.స్వయం ప్రకాష్,** ఇం.నెం.6-19-58, ఆదర్శ్ నగర్, శివాలయం గుడి సమీపాన, నిజామాబాద్-503002, **2. శ్రీ కాశెట్టి రవి తండ్రి కాశెట్టి స్వయం ప్రకాష్,** ఇం.నెం.6-19-58, ఆదర్శ్ నగర్, శివాలయం గుడి సమీపాన, నిజామాబాద్-503002, **3. శ్రీ షేక్ సద్దాం తండ్రి షేక్ పాషా,** ఇం.నెం.9-20-1408, ఆటో నగర్, నిజామాబాద్-503001 వారిని కోరుతూ 05-06-2024 తేదీగల డిమాండ్ నోటీసులు జారీచేశారు.

రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05-09-2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 05-06-2024 నాటికి **రూ.8,24,671.32 (ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బోధన్ రోడ్ శాఖ** (22661) చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 729.25 చ.అ. ప్లింత్ ఏరియా ఆర్‌సిసి రూఫ్డ్, 136.11 చ.గజాలు లేదా 113.80 చ.మీటర్లు విస్తీర్ణం, ఆదర్శ్ నగర్, మలపల్లి, నిజామాబాద్-503002 లో గల, బ్లాక్ నెం.19, వార్డ్ నెం.6, ఖాళీ భూమి ఇం.నెం.6-19-58తో ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి వద్ద, బ్యాంకుకు తనఖా పెట్టబడిన ఆస్తి యావత్తు, సరిహద్దులు: తూర్పు: నరేష్ ఇల్లు, పడమర: రవి ఇల్లు, ఉత్తరం: లక్ష్మీ కాంతయ్య ఇల్లు, దక్షిణం: 20' వెడల్పు రోడ్, ఆస్తి **స్వర్గీయ శ్రీమతి కాశెట్టి సరోజిని భర్త శ్రీ కాశెట్టి స్వయం ప్రకాష్**‌కు చెందినది. ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

ప్రచురణ తేదీ: 10-09-2024, ప్రదేశం: నిజామాబాద్ — **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సంక్షిప్తంగా..

- **కరపత్రాల ఆవిష్కరణ -** ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్9: పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న బీసీ సదస్సు పోస్టర్లను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, బీసీ జన సభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సోమవారం ఆవిష్కరించారు. రాజారాం యాదవ్ మాట్లాడుతూ సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
- **ఫాగింగ్ యంత్రాలు పంపిణీ-** ఎడపల్లి, సెప్టెంబర్9: రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఫాగింగ్ యంత్రాలు, బ్లీచింగ్ పౌడర్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్ మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులకు సోమవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులతోపాటు తాగునీటి సరఫరా సక్రమంగా ఉండాలని సూచించారు.
- **విద్యార్థులకు కంటి పరీక్షలు -** శక్కర్‌నగర్, సెప్టెంబర్ 9: బోధన్ పట్టణంలోని తట్టికోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య నిపుణుడు లక్ష్మీ నారాయణ 130 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు అందిస్తామన్నారు. బోధన్ ఎంఈవో నాగనాథ్, హెచ్ఎం కిశోర్, టీచర్లు పాల్గొన్నారు.
- **పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి -** భీమ్‌గల్, సెప్టెంబర్ 9: ప్రజలు ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. సోమవారం బాబాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అంతర్గత రోడ్ల వెంట మొక్కలను నాటి పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు.
- **సీఎం ఆర్ఎఫ్‌కు విరాళం -** ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్9: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజాగౌడ్‌కు రూ.25 వేల చెక్కులను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, ఆయన సతీమణి రోజా ఆర్డీవో రాజాగౌడ్‌కు సోమవారం అందజేశారు. ఇటీవల సంభవించిన వరద విపత్తులకు అబుదాబికి చెందిన వనిత సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు తెలంగాణకు రూ.25వేలు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.25వేలు అందజేశారు.
- **ఎస్సారెస్పీ వద్ద పోలీస్ బందోబస్తు-** మోర్తాడ్, సెప్టెంబర్ 9: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు మెండోరా ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆదివారం ఎస్సారెస్పీ సందర్శనకు వచ్చిన ముంబైకి చెందిన యువకుడు ఫిరోజ్ అహ్మద్‌ఖాన్ గోదావరిలో గల్లంతయిన సంగతి తెలిసిందే. ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పర్యాటకులు ప్రాజెక్ట్‌ను తిలకించి వెళ్లాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఎస్సై సూచించారు.
- **విద్యార్థులకు బుక్స్ పంపిణీ -** ఎడపల్లి, సెప్టెంబర్ 9: మల్లారం లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణ మహరాజ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంతో పాటు ఒడ్డపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.
- **సీసీ కెమెరాల ఏర్పాటు -** రుద్రూర్, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని విఠలేశ్వరాలయం, హనుమాన్ ఆలయాల్లో సోమవారం సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. భక్తుల భద్రత, ఆలయంలో చోరీలు జరుగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ తరపున రూ.20వేలు వెచ్చించినట్లు అధ్యక్షుడు చిదుర వీరేశం తెలిపారు.
- **దరఖాస్తుల ఆహ్వానం-** నవీపేట, సెప్టెంబర్ 9: మండలంలోని పలు గ్రామాల్లో 8 రేషన్ దుకాణాల్లో డీలర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ మడావి తెలంగ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9 తేదీ నుంచి 20 వరకు నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మోకన్‌పల్లి బీసీ(సి), దర్యాపూర్ (ఎస్టీ), కోస్లీ (ఎస్సీ), నందిగామ ఈడబ్ల్యూఎస్-(ఓసీ), ధర్మారం-డి (మహిళ), రాంపూర్ బీసీ-ఈ(మహిళ), ఫత్తేనగర్ (బీసీ-ఏ), మోకన్‌పల్లి (ఓసీ జనరల్) కేటగిరీలకు చెందిన వారు దరకాస్తులు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రీషన్ (డిప్లొమా ఎలక్ట్రీషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికెట్‌తో నేరుగా సంప్రదించగలరు. NTZ-340382

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899. NT-331762

CHANGE OF NAME
★I, **KATKOJUA RAMESH** R/o. H.No. 2-36/1A, Basheerabad, Kammarpally, Dist. Nizamabad. I have changed my surname/ Name as **KATKOJWALA RAMESH** NTZ-340384

పాస్‌పోర్ట్ పోయినది
నేను **DHANDUGULU SRINIVAS S/o. DHANDUGULU VENKANNA** వయస్సు: 50 సంగలు, ఇ.నెం.4-56/2, గ్రా॥వద్యాట్ మం॥ మోర్తాడ్ జి॥ నిజామాబాద్, తెలంగాణ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.**K9730932** గలది తేదీ: 02-08-2024 రోజున వద్యాట్ గ్రామం నుండి కరీంనగర్‌కి నా యొక్క బైక్ మీద వెళ్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు సంప్రదించు సెల్:**9848317990**

CHANGE OF NAME
★I, **MOCCHE VENNELA W/o. LOKKIDI RAJESHWAR** R/o. H.No.1-89/3, Seethaipet, Dharpally, Nizamabad. T.S. Change my new name as **LOKKIDI SAATHVIKA W/o. LOKKIDI RAJESHWAR** NTZ-324500

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.